ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 26 అక్టోబరు, 2026 | పేజీలు : 06

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ప్రజాపక్షం/చిట్యాల: యువత చదువుతో పాడు క్రీడల్లో రాణించాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని చల్లగరిగ గ్రామంలో దసరా పండగ సందర్భంగా నిర్వహించిన సిసిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పట్టుదలతో పాటు జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు, గ్రామాల సర్పంచ్‌లు, క్రీడాభిమానులు, యువకులు, పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కృషి చేయాలి

ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) భవన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, బస్వరాజు సారయ్య, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంటకట్రంరెడ్డి, మహమ్మద్ ఆయుబ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన కార్యాచరణ, ఎన్నికల సన్నద్ధత, పార్టీ నాయకులు కార్యకర్తల సమన్వయం, క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో దిశానిర్దేశం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, పార్టీ నిర్ణయాలు కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, చైర్మన్లు,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మహిళ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈ వ్యర్థాల సేకరణ, బాధ్యతాయుత నిర్వహణపై

ప్రత్యేక కార్యక్రమం: కలెక్టర్



ప్రజాపక్షం/జనగామ : పర్యావరణ పరిరక్షణ, ఎలక్ట్రానిక్ వ్యర్థాల సురక్షిత నిర్వహణపై విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ ప్రత్యేక ప్రచార కార్యక్రమం 6లో బాఘంగా ఈ నెల 28న జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈ వేస్ట్ అవగాహన సేకరణ బాధ్యతాయుత నిర్వాహణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సూచనల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత మండల విద్యాధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఈ వేస్ట్ సమన్వయం ఉపాధ్యాయుడిని సమన్వయకర్తగా నియమించి ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, జిల్లా స్థాయి సమన్వయకర్తతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించాలని, పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు కీ బోర్డులు, మౌస్‌లు, చార్జర్లు, కేబుల్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు ఈ వ్యర్థాలను గురితచి వాటి వివరాలు నమోదు చేయాలన్నారు. మండల విద్యాధికారులు సంబంధిత సంస్థ ప్రతినిధులతో సమన్వయం చేసుకొని మండలాల వారిగా ఈ వ్యర్థాల సేకరణ కేంద్రాలనను ఏర్పాటు చేయాలని, పాఠశాలల నుంచి సేకరించిన ఈ వ్యర్థాలను సమీకరించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోర్టల్‌లో నమోదు తప్పనిసరిగా నమోదు చేయాలని పోర్టల్‌లో నమోదుచేసిన వివరాలు భౌతికంగా సేకరించిన వ్యర్థాల వివరాలతో సరిపోవాలని, కేవలం, కిలోగ్రాములు, బరువును నమోదు చేయడం కాకుండా ప్రతి వస్తువు వివరాలను నమోదు చేయడం అవసరం అన్నారు. సేకరించిన ఈ వ్యర్థాలను రాష్ట్ర ప్రభుత్వ సూచనల్లో పేర్కొన సంస్థకు మాత్రమే సంబంధిత ఈ వ్యర్థాల వర్గాలకు ఆ సంస్థకు చెల్లుబాటు అయ్యే అనుమతులు ఉన్నాయో లేదో నిర్ధారించిన అనంతరం అప్పగించాలని, వస్తువుల వివరాలు పరిమాణం అప్పగించిన తేదీతో కూడిన రసీదులు పొందాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలను విద్యార్థులతో విడదీయించడం, ప్రమాదకర భాగాలను తాకించడం చేయరాదని, పరికరాల్లో ఉన్న అధికారిక, గోప్యమైన సమాచార్ని నిర్వాహణకు ముందు సంబంధిత సమర్థ అధికారెఇ ద్వారా సురక్షితంగా తొలగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు బాగస్వాములు కావాలని, పర్యవేక్షణ, నివేదికల సమర్పణ మండల విద్యాశాఖ అధికారులు చూసుకోవాలన్నారు. పర్యావరణ పరిక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే విషయం మరిచిపోవద్దు అన్నారు.

యాసంగి సాగుపై సందిగ్ధంలో అన్నదాత



రాజకీయ లబ్ధి కోసమే కన్నెపల్లి సందర్శన



నమోదుకు అవగాహన కల్పించాలి



ప్రజాపక్షం/భూపాలపల్లి : పట్టభద్రుల ఓటరు నమోదుకు అవగాహన కల్పించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమంపై మొగుళ్ళపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గండ్రతో పాటు ఒడిసీఎంఎస్ రాష్ట్ర మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి రామస్వామి నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మొగుళ్లపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి గాండ్ల సంఘం అధ్యక్షులుగా కరుణాకర్ రెడ్డి

ప్రజాపక్షం/భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి రెడ్డి గాండ్ల సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా అయిత కరుణాకర్ రెడ్డిని ఆదివారం ఆ కుల సంఘం పెద్దలు ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కామిడి సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా చల్ల తిరుపతి రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా గద్దె పోచిరెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా ముఖ్య సలహాదారులుగా బండం సరోత్తం రెడ్డి, రత్న శివారెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి, ఎనగంటి శంకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బండం లక్ష్మారెడ్డి, ప్రచార కార్యదర్శిగా పోటు సత్యనారాయణ రెడ్డి ముఖ్య సలహాదారుగా బండం పద్మా రెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులుగా గొడిసెల కృష్ణారెడ్డి, ములుకళ్ల తిరుపతిరెడ్డి, తోడే రాజిరెడ్డి ,చినాల ప్రవీణ్ రెడ్డి, బొమ్మని శ్రీనివాస్ రెడ్డి, ఎనగంటి మల్లారెడ్డి, బొమ్మరపు రాజు, ముల్కల తిరుపతిరెడ్డి, చల్ల రవీందర్ రెడ్డి బొమ్మా రపు రాజు, ఎడ్ల తిరుపతి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సంఘంలోని ప్రతి సభ్యున్ని కలుపుకొని ముందుకు సాగుతూ, కుల బాంధవుల ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా పట్టా బద్రులు అందరూ గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగాండ్ల కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

కొంగాలలో ఇంటింటా దోమల మందు పిచికారీ

ప్రజాక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండలం కొంగాల గ్రామంలో ఇంటింటా దోమల మందు పిచికారీక కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఏటూరున నాగారం ఐటీడీఏ ఆదేశాల మేరకు వాజేడు పీహెచ్సి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కొంగాల గ్రామపంచయితీ సర్పంచ్ ఆలం కళ్యాణి పాల్గొన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత పాటించాలని, జ్వరం వంటి లక్షణాలు కనిపించే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కోటిరెడ్డి, ఎం శేఖర్, ఆశా కార్యకర్త నాగలక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ సంక్షోభంపై ప్రభుత్వానికి ముందుచూపేది?



ప్రజాపక్షం/ఖానాపురం: రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం, ఎల్నినో ప్రభావంతో తలెత్తే కరువు పరిస్థితులపై ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. గత మూడేళ్లలో ప్రజలకు చేసిన మేలు ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించాలని కోరారు. రూ.4లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి ఆ నిధులను ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత తీవ్రంగా ఉందని, అధిక ధర చెల్లించేందుకు సిద్ధమైనా బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ లభించడం లేదని నాయకులు ఆరోపించారు. విద్యుత్తు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో వెల్లడించాలని కోరారు. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడు అవకాశాలున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం అప్రమత్తం కావడం లేదని విమర్శించారు. కృష్ణా, గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని ఆరోపించారు. నీటి లభ్యతను సక్రమంగా వినియోగించడంతో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆహార ధాన్యాలు, నిత్యావసర సరుకులను ముందుగానే నిల్వ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసి చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాశరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్రాం నర్సయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనకూ ఒక కాలం ఉండేది....జ్ఞాపకాలే ఆస్తిగా!

ప్రజాపక్షం/నెక్కొండ: ఒకప్పుడు స్కూల్‌కు వెళ్ళాలంటే పుస్తకాల నుండి భుజాన వేసుకుంటే చాలు... నేటిలా స్కూలు బస్సులు, ఖరీదైనా ట్యూషన్లు, మార్కుల వేట ఉండేవి కావు. నెమలి ఈకను పుస్తకంలో పెట్టుకుని తెలివి పెరుగుతుందని మురిసిపోయిన బాల్యం.. సెకండ్ హ్యాండ్ పుస్తకాలను కొనుక్కుని చదువుకున్న రోజులు..స్నేహితులతో ఒకే సైకిల్‌పై ముగ్గురం ప్రయాణించిన సరదాలు..ఇవన్నీ ఇప్పుడు మధురమైన జ్ఞాపకాలుగా మిలిగిపోయాయి. జేబులో డబ్బులు లేకపోయినా సంతోషానికి కొదవ ఉండేది కాదు. చెప్పులు లేకుండా మైదానాల్లో ఆటలు, పండుగకు టపాసుల దండను విడదీసి ఒక్కో టపాసు కాల్చిన ఆనందం, అమ్మ పెట్టిన అన్నం తిన్న తృప్తి..ఇవే అప్పటి బాల్యానికి అసలైన సంపదలు, టీచర్ల మందలింపులు, తల్లిదండ్రుల క్రమశిక్షణ మధ్య పెరిగిన ఆ తరం..ప్రేమను మాటల్లో చెప్పకపోయినా అప్యాయతను చేతల్లో చూపించింది. కాలం మారింది....చదువు ఖరీదైంది...బాల్యం పోటీగా మారింది. పిల్లల చేతుల్లో ఆట బొమ్మలతో పాటు స్మార్ట్‌ఫోన్లు చేరాయి. స్నేహాలు సందేశాలకే పరిమితమవుతున్నాయి. సౌకర్యాలు పెరిగినా, చిన్న విషయాల్లో ఆనందాన్ని వెతుక్కునే అలవాటు మాత్రం తగ్గిపోతోంది నేడు ఎవరి జీవితంలో వారు బిజీగా ఉన్నా..ఎక్కడో ఓ మూలన ఆనాటి స్నేహితులు, పాఠశాల రోజులు, సైకిల్ ప్రయాణాలు మదిలో మెదులుతూనే ఉంటాయి. తిరిగిరాని ఆ బాల్యాన్ని వెనక్కి తెచ్చుకోలేకపోయినా..ఆ జ్ఞాపకాలను తలుచుకుంటే పెదవులపై చిరునవ్వు మనసులో ఓ చిన్న బాధ. నిజమే..మనం ఎంత దూరం ప్రయాణించినా, ఎంత ఎదిగినా..మనలో ఎప్పటికీ బతికే ఓ చిన్న పిల్లవాడు ఉంటాడు. ఎందుకంటే..మనకూ ఒక కాలం ఉండేది!

మృతుడి కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన ప్రజా వైద్యులు మాటేటి సదానందం మృతిచెందగా బిఆర్ఎస్ నియోజకవర్గనాయకులు నామాల సత్యనారాయణ, బిఆర్ఎస్‌నాయకులు, గ్రామ నాయకులతో కలిసి ఆయన పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నపెళ్లి నర్సింగం, క్లస్టర్ ఇంచార్జ్ మోటూరి రవి, మాజీ ఎంపిటిసిలు గడ్డం కొమురయ్య, బండారి రమేష్, మాజీ సర్పంచ్ పోటు రాయపురెడ్డి, బండారి చిన్న వెంకటేశ్వర్లు, మాజీ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, వార్డు సభ్యుడు గజ్జి రాము, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమార స్వామి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి సంగం శ్రీకాంత్, సినియర్ నాయకులు బండారి మల్లయ్య, ముదురు రమేష్, మర్ద నవీన్, యశోద నర్సింగం, కొమ్మ రవి, డ్యాక రవి, సామల సతీష్, మాటూరి రవీంద్ర చారి, శ్రీరామోజు బ్రహ్మాచారి, చింత రాజు, గొడిశాల రాంబాబు, చిన్న పెళ్లి హరీష్, కటకం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మీ–సేవా నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/వరంగల్ : మీ– సేవా నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్ అన్నారు. తెలంగాణ మీ–సేవా ఫెడరేషన్ (టి.జి.ఎం.ఎఫ్) వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా మీ సేవా నిర్వాహకుల సమస్యలు, కమీషన్లు, కొత్త సేవలు, ఆరోగ్య బీమా, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు, వీఎల్ఈల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, రాష్ట్రంలోని ప్రతి మీ సేవా నిర్వాహకుడు ఐక్యంగా ముందుకు రావాలని, వీఎల్ఈల హక్కుల సాధన, కుటుంబాల భద్రత, వృత్తి గౌరవం కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీఎల్ఈల సమస్యల పరిష్కారం, సంక్షేమం, ఆర్థిక భద్రత సాధించే వరకు టి.జి.ఎం.ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ మోహీద్, జిల్లా అధ్యక్షులు సామల రాకేష్, జిల్లా ఉపాధ్యక్షులు సాజిద్, లావణ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కూచన సంతోష్ కుమార్, జిల్లా కోశాధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర కాలనీ సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరంలోని కాశిబుగ్గ 19వ డివిజన్ శ్రీ వెంకటేశ్వర కాలనీ పరస్పర సహకార పరపతి సంఘం నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎరుకల రఘునారెడ్డి, ఉపాధ్యక్షులుగా రాకం చిన్నకేశవులు, గొట్టిముక్కుల పూర్ణచారి, ప్రధాన కార్యదర్శిగా తవిటి సతీష్, కోశాధికారిగా పి భిక్ష పతిలు ఎన్నికయ్యారు. సహాయ కోశాధికారిగా పెండ్లి రాజవర్ధన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా మల్యాల రఘు, బేలా బాలవీర్, ఆర్గనైజర్లుగా చాతరాజు అఖిల్, వసం శివ, బగ్గని బాలకృష్ణ, భాస్కరిని సంపత్‌రాజులు ఎన్నికయ్యారు. ముద్దం జనార్థన్, ముఖ్య సలహాదారులుగా బగ్గని కుమారస్వామి, బొడిగే సుదర్శన్, గటికే శ్రీనివాస్, పంచగిరి శ్రీనివాస్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎనుమాముల మార్కెట్‌లో హమాలీ యూనియన్ జెండా ఆవిష్కరణ

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో తెలంగాణ వ్యవసాయ హమాలీ వర్కర్స్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు సజావుగా జరిగేలా తోటి మేస్త్రీలందరూ సహకరించాలని నాయకులు కోరారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల వీరస్వామి, మడిదొడ్డి గజేందర్, రాజబోయిన రాజు, మాచర్ల సదానందం, ఎనుముల సుధాకర్, ఓని శ్రీను, రాజబోయిన రాజమల్లు, పల్లకొండ సుధాకర్, గజ్జెల రాజు, ఉప్పుల రవి, వంచనగిరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్ మృతి అత్యంత బాధాకరం

ప్రజాపక్షం/రాయపర్తి: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు, రాయపర్తి టౌన్ యూత్ ఉపాధ్యక్షుడు చేగొండ సాయికుమార్ తండ్రి చేగొండ ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన దశదినకర్మలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ మృతి అత్యంత బాధాకరమైదన్నారు. ఒక నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ గారే సహేంద్ర భిక్షపతి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెండ్లి మహేందర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్, చెవ్వ కాశీనాదం, పాల్వంచ కోటేశ్వర్, కోతి వీరయ్య, రత్నాకర్‌రెడ్డి, కుంట రాజు, విజ్జగిరి వెంకన్న, పీరని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం ధరల పెరుగుదరలపై ప్రభుత్వం స్పందించాలి

ప్రజాపక్షం/మంగపేట : సామాన్య ప్రజలపై ధరల భారం మోపితే సహించేది లేదు. రాష్ట్రంలో బియ్యం ధరలు పెరుగుతున్నాయంటూ పత్రికల్లో వస్తున్న కథనాలు సామాన్య ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని, ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై బియ్యం ధరల పెరుగుదల మరింత భారంగా మారుతోందని ఆదివాసీప్రజా సంఘ జేవీసీ మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ అన్నారు. వాతావరణ పరిస్థితులు, వరి దిగుబడిలో మార్పులు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల వంటి కారణాలను చూపుతూ బియ్యం ధరలు పెరిగితే, ఆ భారాన్ని చివరకు భరించాల్సి వచ్చేది సామాన్య ప్రజలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నిత్యావసరమైన బియ్యం ధరలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకలి మీద వ్యాపారం చేస్తే సహించేది లేదు. బియ్యం అనేది విలాసవంతమైన వస్తువు కాదు. ప్రతి కుటుంబానికి నిత్యావసరమైన ఆహారం. ముఖ్యంగా రోజువారీ కూలీలుగా జీవించే ఆదివాసీ కుటుంబాలు, పేద ప్రజలు, నిరుపేద మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బియ్యం ధరలపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని, మార్కెట్‌లో నిల్వలు, సరఫరా, టోకు చిల్లర ధరలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సాఫ్ట్‌బాల్ జూనియర్స్ బాలికల జిల్లా జట్టు ఎంపిక



ప్రజాపక్షం/మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా సాఫ్ట్‌బాల్ జూనియర్స్ బాలికల జట్టు సెలక్షన్స్ ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ సమ్మెట ప్రేమ్‌కుమార్, బేస్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ కల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడాకారులు 31నుంచి నిర్మల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని, మరింత మెలకువలు నేర్చుకోవాలని పిచ్చింగ్, క్యాచింగ్‌పై మరింత దృష్టి పెట్టాలని వారు సూచించారు. మహబూబాబాద్ క్రీడాకారులను జాతీయస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దేంకు తాము కృషి చేస్తామని, సహాయ సహకారాలు అందిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు అవారి శ్రీనివాస్, జిల్లా బాస్కెట్ బాల్ కోచ్ వెలిశాల కుమారస్వామి, ఫిజికల్ డైరెక్టర్లు పిల్లి కాశీనాథ్, లలిత, ప్రణయ్, సురేష్, సునీత, సీనియర్ క్రీడాకారులు నవీన్, ఉదయ్, పవన్, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

కరెంటు లేక ఎండిపోతున్న పంటలు



ప్రజాపక్షం/ నర్సంపేట : కరెంట్ లేక పంటలన్ని ఎండిపోతున్నాయని, ఎలాంటి కోతలు లేకుండా వ్యవసాయానికి కరెంట్ సరఫరా చేయాలని బిఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జీ మోటూరి రవి అన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బావుల కింద ఎండిపోతున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మోటూరి రవి మాట్లాడుతూ గురిజాలలో చాలా మంది రైతులు వరి, ఇతర పంటలు సాగు చేశారని నీళ్ల లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం స్పందించి ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారుల ద్వారా సర్వే చేయించి నష్ట పరిహారం రైతులకు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెళ్లి నర్సింగం, మాజీ ఎంపిటిసిలు గడ్డం కొమురయ్య, బండారి రమేష్, చిన్న వెంకటేశ్వర్లు, మాజీ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు మంచిక దేవేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి సంగం శ్రీకాంత్, సినియర్ నాయకులు బండారి మల్లయ్య, కొమ్మ రవి, యశోద నర్సింగం, సుధాకర్, శ్రీరామోజు మదుకర చారి, పుంజాల సంపత్ పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మాని గ్రామాభివృద్ధికి సహకరించాలి



ప్రజాపక్షం/ తొర్రూరు : మండలంలోని అమ్మాపురం గ్రామంలోని ఆలయ భూములపై అసత్య ప్రచారాలు మాని గ్రామాభివృద్ధికి సహకరించాలని సిపిఐ తొర్రూరు మండల సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బండు మహేందర్, ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఓమ బిక్షపతి, మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, సిపిఐ గ్రామ కార్యదర్శి బూరుగు యాదగిరి మాట్లాడుతూ అమ్మాపురం గ్రామంలో వేంకటేశ్వరస్వామి దేవాలయ భూములు ప్రభుత్వ భూములపై అబద్దాలు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమ్మాపురం గ్రామంలోని దేవాలయ భూముల విషయంలో, హైస్కూల్ భవన నిర్మాణం చేసిన భూముల విషయంలో కాంగ్రెస్ నాయకులు అబద్దపు ప్రచారాలు చేస్తూ వ్యక్తుల మీద, పార్టీల మీద చేసే దుష్ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అమ్మాపురం గ్రామ స్కూల్ భవన నిర్మాణం కోసం 1984లో గ్రామ సర్పంచ్‌గా పని చేసిన తమ్మెర విశ్వేశ్వర్‌రావు సుమారు ఎకరం స్థలాన్ని విరాళంగా ఇచ్చి అప్పటి కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే రోజ్‌గార్ యోజన నిధులతో పక్కా భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. గత 40 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ నాయకులు గ్రామాభివృద్ధి కోసం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వస్తున్నామన్నారు. ఇకనైనా దుష్ప్రచారాలు మాని గ్రామాభివృద్ధి కోసం పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్‌కుమార్, తొర్రూరు పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, కోటగిరి యాకాంతం, సిపిఐ అమ్మాపురం గ్రామ వార్డు సభ్యులు యాకయ్య, కోటగిరి కృష్ణమూర్తి, గణపురం లక్ష్మణ్, వెంకట్రాంనర్సయ్య, వీరన్న, పంజాల పాపయ్య, కొమురయ్య, బొమ్మెర ఎల్లయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడాలి

బిఆర్ఎస్ నేతలు పిలుపు



ప్రజాపక్షం/గూడూరుః కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గూడూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు ముఖ్యఅతిథిలుగా పాల్గొని ప్రసంగించారు. పట్టభద్రుల ఓట్ల నమోదులో నిర్లక్ష్యం వద్దని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలు ఓటరు జాబితా పరిశీలనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. గత ఓటరు జాబితాలో ఉన్న సుమారు 2,600 నుంచి 3000 మంది పేర్లు ప్రస్తుత జాబితాలో ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించాలని అర్హులైన కొత్త ఓటర్లు వివరాలను సేకరించి నమోదు చేయించాలని కోరారు.ముఖ్యంగా డిగ్రీ లేదా తత్సమాన అర్హతలు కలిగిన పట్టభద్రులను గుర్తించి వారిని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ సంక్షేమ ఉద్యోగుల గౌరవం బిఆర్ఎస్‌తోనే సాధ్యం అని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎండి ఖాసీం, వీరన్న, వెంకన్న, సురేందర్, సంత్ రావు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మన్ కీ బాత్‌తో దేశాభివృద్ధికి స్ఫూర్తి



ప్రజాపక్షం/ నర్సంపేట: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం దేశ ప్రజల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 162వ బూత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ 139వ ఎపిసోడ్‌ను గూడూరు సందీప్ వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు అందించిన సందేశాలను ఆసక్తిగా తిలకించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు చేస్తున్న సేవా కార్యక్రమాలు, యువత సాధిస్తున్న విజయాలు, వినూత్న ఆవిష్కరణలు, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తుల సేవలను మన్ కీ బాత్ ద్వారా దేశవ్యాప్తంగా పరిచయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు, విజయ్ సింగ్, సామల ప్రవీణ్ కుమార్, కాసుల గణేష్, తరుణ్ సాయి, బోలకొండ రమేష్, సురేష్ బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా మల్లేశం ఏకగ్రీవం



ప్రజాపక్షం/గూడూరుః మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కురుమ సంఘం అధ్యక్షుడిగా మండల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని బీరన్న దేవాలయం ప్రాంగణంలో కురుమ సభ్యుల సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘం ప్రధాన కార్యదర్శిగా పోతరాజు రవికుమార్ ఉపాధ్యక్షులుగా కోరే గౌరయ్య, కాలే కుమారస్వామి, కోశాధికారిగా వ్యవహరించిన మాజీ ఎంఇఒ భిక్షపతితో కలిసి జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ అధికారికంగా ప్రకటించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీలకు అతీతంగా సమాజ హితం కోసం కుల బాంధవులు సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఉపేందర్, జిల్లా ముఖ్య సలహాదారులు, కురుమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బాధితురాలు స్వరూప ఆవేదన

ప్రజాపక్షం/గూడూరుః తన భర్తపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన నిందితులపై కఠన చర్యలు తీసుకుని తమ కుటుంబానికి న్యాయం చేయాలని గూడూరు మండలం మట్టేవాడ పంచాయతీ పరిధిలోని శ్రీహనుమాన్ తండాకు చెందిన బాధితురాలు స్వరూప అధికారులను వేడుకున్నారు. ఘటన జరిగి 50 రోజులు గడుస్తున్నా తమకు తగిన న్యాయం జరగలేదని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేవారు.బాధితురాలి వివరాల ప్రకారం గతంలో తమ కుటుంబానికి మరికొందరికి మధ్య గొడవ జరగడంతో ఇరువర్గాలకు చెందిన వ్యక్తులకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి అనంతరం ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అదే రోజు రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో స్థానిక సర్పంచ్‌తో పాటు మరికొందరు ఆసుపత్రి వద్దకు వచ్చి తన భర్తపై విచక్షణారహితంగా దాడి చేశారని ఆమె ఆరోపించారు. ఈ దాడిలో తన భర్తకు కాళ్లు చేతులకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని జైలుకు పంపినప్పటికీ 50 రోజులు గడిచినా తమకు పూర్తిస్థాయిలో న్యాయం లభించలేదని స్వరూప పేర్కొన్నారు. న్యాయం కోసం జిల్లా కలెక్టర్ ఎస్పి, ఐటిడిఎ పిఒ తదితర ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించినా సరైన స్పందన రాలేదని వాపోయారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని దాడికి పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపి కఠన చర్యలు తీసుకోవాలని తమ కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేవారు.

కొండపై చంద్రుడి కనువిందు



ప్రజాపక్షం/దేవరుప్పుల: ఆకాశంలో ప్రకాశవంతంగా వెలుగుతున్న చంద్రుడు చూపరులను ఆకట్టుకున్నాడు. వెన్నెల కాంతులతో నిండిన ఆకాశం ప్రకృతి ప్రేమికులను కనువిందు చేసింది. కొండరాళ్లు, పచ్చని చెట్ల మధ్య ప్రకాశవంతంగా వెలుగుతున్న చంద్రుడు చూపరులను ఆకట్టుకున్నాడు. సాయంత్రం వేళ ఆకాశంలో దర్శనమిచ్చిన చందమామ ప్రకృతి అందాలకు మరింత వన్నె తెచ్చాడు. కొండ అంచున చంద్రుడు వెలుగులు విరజిమ్ముతున్న దృశ్యాన్ని అందరినీ ఆకట్టుకుంది.

షార్ట్ సర్క్యూట్‌తో మెకానిక్ షాప్ దగ్ధం

ప్రజాపక్షం/ తాడ్వాయి: మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన ఇర్ప సూర్య బాబు మెకానిక్ షాపు నాలుగు రోజుల క్రితం దగ్ధం అవ్వగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంకిడి నరసింహ స్వామి పరామర్శించి ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ తక్షణ ఆర్థిక సాయంగా రూ.5000 అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆపద వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దాయ వెంకన్న, ప్రధాన కార్యదర్శి యానాల సిద్దిరెడ్డి, రంగాపురం మాజీ సర్పంచ్ ఇర్ప సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు సతీష్‌బాబుకు సన్మానం



ప్రజాపక్షం/ములుగుః జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కాట్రగడ్డ సతీష్‌బాబును బిసి సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి ఆధ్వర్యంలో శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందనలు తెలిపారు. మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు రవి తెలిపారు. సతీష్‌బాబు సీనియారిటీ, నిబద్ధతను గుర్తించి జిల్లా రైస్ మిల్లర్లందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. రైతులు, మిల్లర్ల సమస్యల పరిష్కారానికి ఆయన సంధాకర్తగా వ్యవహరిస్తూ, అవసరమైన సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షర్పుద్దీన్, పిఏసిఎస్ డైరెక్టర్ బోయిని రాజు, కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన రమేష్, బోడ రఘు, ఇమ్మడి రమేష్, గందె రాజు, సయ్యద్ షకీల్ అహ్మద్, గూడెల్లి ఓదెలు, ఓడ రాజు, గుంటోజు నిరంజన్‌చారి పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/టేకుమట్లఃఃః

సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టిన అలయ్ బలయ్ వేడుకలు

ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ లో ఆదివారం నిర్వహించిన అలయ్ బలాయ్ వేడుకలు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టింది. ఈ కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పరస్పర సౌభ్రాతృత్వానికి, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకకు నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్ఐసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ప్రముఖ న్యాయవాది, టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజు, టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, జనసేన రాష్ట్ర నేత కమ్మరి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిఆర్ఎస్ జిల్లా యువజన విభాగం నేత సంతోష్ గుప్త, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ దేవి రవీందర్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ, పట్టణ బిజెపి



అధ్యక్షుడు మనోహర్ యాదవ్, జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సమీర్ తదితర ప్రముఖులు హాజరై ప్రసంగించారు. అయితే పార్టీలకు అతీతంగా ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో పాటు కవులు, గాయకులు, కళాకారులు, మేధావులు ఒకే వేదికపైకి చేరి ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జంబి ఆకు అందజేస్తూ, బంగారం తీసుకో.. బంగారంగా ఉందు అంటూ ప్రేమపూర్వకంగా విష్ చేసుకున్నారు. కాగా కళాకారుల ఆట పాటలు, తెలంగాణ ధూంధాం గీతాలు అలయ్ బలాయ్ సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అతిథులందరికీ కమిటీ సభ్యులు తెలంగాణ సాంప్రదాయ వంటకాలతో పాటు నోరూరించే చికెన్, మటన్ ముక్కల విందు భోజనాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అలయ్ బలాయ్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో బంధాలను, సోదరభావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశమని, గజ్వేల్ ప్రజలంతా ఒక్కటే అనే భావనను చాటిచెప్పేందుకు ఈ వేదిక దోహదపడిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదు



ప్రజాపక్షం/శివ్వంపేట : కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడేది లేదని దొంతి గ్రామంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమని మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, గ్రామకమిటి అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన గంట శ్యాం, చుక్క సుధాకర్‌లతో కలసి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంట శ్యాం మాట్లాడుతూ మాతండ్రి గంట దుర్గయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులని, తాను చిన్నప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని, దొంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాపైనే అక్రమ కేసులు పెట్టిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అవలంభిస్తున్న విధానాలు నచ్చక మేము బీఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి నాయకుడికి మేమంతా అండగా ఉంటామని కోఆప్షన్ సభ్యులు లాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దుల భిక్షపతి, కొదాస్ కుమార్, ముత్యాలు, నీరుడి బాబు, గుర్రం శ్రీకాంత్‌రెడ్డి, కొదాస్ సత్యనారాయణ, స్వామి, కొత్త సుధాకర్, జగిని చంద్రం, నల్ల రాములు, గోత్రాల లక్ష్మి నర్సయ్య, గౌస్ పాష తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/ నర్సంపేట: వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ఆకుల తండా గ్రామంలో యాదవ సంఘం గౌరవ పెద్ద మనుషుల ఆధ్వర్యంలో నూతన కమిటిని ఆదివారం ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా కూకట్ల కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా కన్నెబోయిన (శ్రీశైలం, కార్యదర్శిగా గోపు పెద్ద మల్లేష్, కోశాధికారి వంగ సమ్మయ్య, ముఖ్య సలహాదారులు బోయిని సమ్మాలు, కన్నెబోయిన రాజన్న, కూకట్ల ప్రకాష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మానుకోట ప్రభుత్వ క్లబ్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ప్రజాపక్షం/మహబూబాబాద్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ నడిబొడ్డున 33 వ వార్డు పరిధిలో ఉన్న మహబూబాబాద్ ప్రభుత్వ క్లబ్ 1932ను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా దీర్ఘకాలంగా వివిధ రూపాల్లో సాగిస్తున్న పోరాటాల నేపథ్యంలో మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ బి వినోద్ కుమార్‌కి పలు సందర్భాల్లో వినతి పత్రాలు ఇవ్వటం కాకుండా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రశ్నించడం ద్వారా కమీషనర్ స్పందించి ఆదివారం ప్రభుత్వ క్లబ్‌ను సిపిఐ బృందంతో కలిసి పరిశీలించారు. అక్కడ 1932లో మహబూబాబాద్ క్లబ్ పేరుతో అప్పటి వరంగల్ కలెక్టర్ బాసిత్ అలీ పేరుతో ఏర్పాటు చేసిన ఆ భవనంలో ఉన్న ఫౌండేషన్ స్టోన్ శిలాఫలకానికి సంబంధించిన మున్సిపల్ రికార్డులో ఉన్న ఆధారాలను వివరించి చూపించారు. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వ క్లబ్ ను స్వాధీనంలోకి తీసుకొని వినియోగంలోకి తేవడం ద్వారా బహుళ ప్రజా ప్రయోజన అవసరాలకు వినియోగించుకోవచ్చని కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధాన రోడ్డు వైపు మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ అదేవిధంగా విశాలమైన సుమారు ఎకరంన్నర పైగా ఉన్న స్థలంలో బహుళ ప్రజా ప్రయోజనంగా జిల్లా కేంద్రానికి తలమానికంగా ఉండే ఐకాన్ నిర్మాణాన్ని చేపట్టవచ్చని అజయ్ సారథిరెడ్డి కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్ అన్ని పరిశీలించిన మిగతా అందరితో చర్చించి తగిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని పరిశీలన వచ్చిన సిపిఐ బృందం, తదితరులకు తెలిపారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాపక్షం/హనుమకొండ: ఆర్యవైశ్యులు స్వయం కృషితో అన్ని రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు మహేష్ బాబు అన్నారు. ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఆవోపా భవనంలో వివిధ కోర్సులలో ప్రతిభ కనబరిచిన 45 మంది ఆర్యవైశ్య విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేసి శాలువా కప్పి మెమెంటోలు బహుకరించి సర్టిఫికేట్లను అందజేశారు. తొలుత వాసవీ మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన గావించారు. ఆవోపా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దొంతుల ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన గట్టు మహేష్ బాబు మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని తమ భవితకు బంగారు బాటలు వేసుకొని తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలని కోరారు. ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేస్తున్న ఆవోపా హనుమకొండ జిల్లా కమిటీ ప్రతినిదులను అభినందించారు. ప్రముఖ సైకాలాజిస్టు, యంగ్ మొటివేటర్ డాక్టర్ బరుపాటి గోపి మాట్లాడుతూ సెల్ ఫోన్ విద్యార్థి ఏకాగ్రతతను దెబ్బతీస్తుందని అన్నారు. ధనం,విద్య,అందం ఉన్నా ఆత్యనియంత్రణ లేకపోతే అన్ని వ్యర్థమేనని పేర్కొన్నారు. దనం తమకు సౌకర్యాలు ఇవ్వగలదని, విద్య మనకు జ్ఞానాన్ని ఇస్తుందని స్పష్టం చేశారు. అందం మనకు ఆకర్షణిస్తుందని, హోదా మనకు అధికారాన్ని ఇవ్వగలదని తెలిపారు. ఆవోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కమటాల భాస్కర్ రావు, ఫైనాన్స్ సెక్రటరీ గంప సతీష్, జయింట్ సెక్రటరి లక్ష్మణ్ కాంత్, ఎడ్యుకేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ గన్ను నటరాజ శేఖర్, సభ్యులు రవ్వ రమేష్, పుల్లూరి మల్లికార్జున్, కామిశెట్టి సత్యనారాయణ, డాక్టర్ జి. రజితతోపాటు కళా రాజేశ్వర్ రావు, కందికొండ శ్రీనివాన్, అంజనీదేవి, గోల్డ్ మెడల్ సివిల్స్ డోనర్ తోట పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లా బిఆర్ఎస్‌లో భగ్గుమన్న విభేదాలు

ప్రజాపక్షం/హనుమకొండ : హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయా? వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం వేదికగా నేతల మధ్య విభేదాలు బయటపడ్డాయనే చర్చ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.వరంగల్ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరైన ఈ సమావేశంలో నేతల మధ్య కనిపించిన దూరం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ సమావేశంలో రాకేష్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో దుగ్గింపూడి రంజిత్ రెడ్డి వర్గానికి చెందిన నేతలు, కార్యకర్తలు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చినట్లు సమాచారం. రంజిత్ రెడ్డి సమావేశం నుంచి బయటకు రావడంతో ఆయన వెనుకే వందలాది మంది కార్యకర్తలు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో కొద్దిసేపటి క్రితం వరకు కార్యకర్తలతో సందడిగా ఉన్న సభా ప్రాంగణం ఒక్కసారిగా ఖాళీ అయినట్లు సమాచారం.



ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ నేతలు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన సమయంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ ముఖ్య నేతల సమక్షంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడం బీఆర్ఎస్ శ్రేణుల్లో చర్చకు దారితీస్తోంది. ఎన్నికల వేళ నేతల మధ్య అసంతృప్తికి కారణాలేంటి? పార్టీ అంతర్గత విభేదాలు ఎన్నికల సన్నాహాలపై ప్రభావం చూపనున్నాయా? ఈ పరిణామాలపై పార్టీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు, ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఏకశిలా పార్కులో ఉద్యోగుల సమావేశం జిల్లా కో కన్వీనర్ ముడుసు నారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ చాలా కాలంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వీరికి ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, ఇతర చట్ట బద్ధ సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండో పిఆర్సి నీ తక్షణమే ప్రకటించి వీరికి 42 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీరందరినీ రెగ్యులర్ చేయాలని ఆలోగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎప్పటికైనా వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు.ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం జరిగే కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో జిల్లా నాయకులు మారపల్లి సుధాకర్,ఎస్ రమాదేవి, గీత, కుమారస్వామి, జయ, పరమేశ్వరి, సౌజన్య, తిరుమల,రజిని తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లపై అధికారుల నిర్లక్ష్యం! ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండలంలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాజేడు ఎంపీడీవో కార్యాలయానికి విద్యుత్ సరఫరా చేసే సర్వీస్ వైరు ముక్కలు ముక్కలుగా తెగి, అతుకులు వేసినట్లుగా ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. కార్యాలయ ప్రాంగణంలోనే ఇలాంటి ప్రమాదకర పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. విద్యుత్ వైరు సురక్షితంగాఉండేల చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, తమ కార్యాలయానికి సంబంధించిన సర్వీస్ వైరు విషయంలోనైనా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైరు దెబ్బతిన్న స్థితిలో ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యుత్ షాకా తగిలినా, షార్ట్ సర్క్యూట్ సంభవించినా తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.ప్రజలకు భాద్రత కల్పించాల్సిన ప్రభుత్వ కార్యాలయం వద్దే విద్యుత్ వైరు ఇంతటి ప్రమాదకరంగా ఉండటం అధికారుల పర్యవేక్షణ తీరును ప్రశ్నిస్తోంది. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేయడం కంటే, ముందుగానే అప్రమత్తమై మరమ్మతులు చేపట్టడం ఎంతో అవసరం
ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తారా?
వాజాడు ఎంపీడీవో కార్యాలయ సరీస్ వైర్‌ను వెంటనే పరిశీలించి దెబ్బతిన్న వైరు స్థానంలో కొత్త వైరు ఏర్పాటు చేసి ప్రమాదాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. నిర్లక్ష్యం కారణంగా ప్రాణనష్టం జరగకముందే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విన్నపము చేస్తున్నారు.

సంజీవరెడ్డి వర్ధంతిలో పాల్గొన్న పద్మాదేవేందర్ రెడ్డి



ప్రజాపక్షం / మెదక్ : మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలం జంగరాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సంజీవరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి సంజీవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి. రాజు, సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి, మాజీ సర్పంచ్ లు పులపల్లి.యాదగిరి యాదవ్ రవీందర్ రెడ్డి అయ్యేరీ. లక్ష్మణ్ బందేల. ప్రభాకర్ రమేశ్ నాయక్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొతిరం, పోతరాజు, రాజు, శీను, చందర్ స్వామీ, బన్సీ నాయక్, సురేష్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

13 కోట్ల ఓట్లు తొలగింపు స్పందించని మాజీ సిఎం కెసిఆర్

ప్రజాపక్షం/గజ్వేల్ : ఓటు హక్కు కలిగి ఉండడం ప్రతి భారతీయుని హక్కు అని ఎఐసిసి అధికార ప్రతినిధి శరల్ పటేల్ స్పష్టం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలననే ఉద్దేశంతో 1951లో కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమకు అనుకూలమైన వారి ఓట్లను ఉంచి వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా దేశంలో



కులాలు, ప్రాంతాలు, మతాల పేరిట విభజించి పాలిస్తున్నట్లు బిజెపిపై ఘాటుగా విమర్శలు చేశారు. గత కొద్ది కాలం నుండి కాంగ్రెస్ ఆగ్రనేత రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కును కాపాడుకునేందుకు చేపట్టిన ఆందోళనలో భాగంగా చేపట్టిన నిరసనలను దేశవ్యాప్తంగా మద్దతిస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే నవంబర్ 1న ఢిల్లీ రామ్ లీలా మైదానం వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రజలు యువకులు తరలించాలని పిలుపు నిచ్చారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్లను తొలగించడం జరిగిందని, తెలంగాణ వ్యాప్తంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చి 73 లక్షల ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో లక్షలాది ఓట్లు తొలగిస్తున్న ప్పటికీ గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదని విమర్శలు చేశారు. డబుల్ ఇంజక్షన్ సర్కార్ అంటూనే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలతో కలిసి తెలంగాణలో పనిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని వివరించారు.

అమ్మవారికి మహామంత్రానుష్ట మహాయజ్ఞం



ప్రజాపక్షం/శివ్వంపేట : శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో లోక కళ్యాణార్థం 200 మంది జంటలతో అమ్మవారికి మహామంత్రనుష్ట మహాయజ్ఞం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహామంత్రానుష్ట మహాయజ్ఞం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. శక్తిపీఠం ప్రాంగణంలో 200 జంటలతో అమ్మవారికి మహాయజ్ఞం నిర్వహించి, విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి రుద్రయామల, శ్రీసూక్త, దేవిసూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అమ్మవారి మహాయజ్ఞంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేశ్‌గుప్తాస్వరూప దంపతులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శక్తిపీఠం ట్రస్టు సభ్యులు జిన్నారం పెద్దగొని శివకుమార్‌గౌడ్, సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ మల్లేశం, మండల సర్పంచ్‌లు, భక్తులు పాల్గొన్నారు.

సేవాలాల్ గుడి నిర్మాణానికి తక్షణమే స్థలం కేటాయించాలి

ప్రజాపక్షం/గూడూరు; మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి సర్పంచ్ తక్షణమే స్థలం కేటాయించి గిరిజన లంబాడీల ఆత్మగౌరవాన్ని కాపాడాలని సేవాలాల్ దేవాలయ నిర్మాణ కమిటీ కార్యనిర్వాహకులు డాక్టర్ వి గోపినాథ్ డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని కులాల మతాల పండుగలు దేవాలయాలు విగ్రహాల ఏర్పాటుకు ముందుండి సహకరిస్తున్న స్థానిక సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ గుడి స్థల కేటాయింపు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం, వివక్ష చూపుతున్నారో అర్థం కావడం లేదని గోపినాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థల కేటాయింపు ఆలస్యం కావడం గిరిజనుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని, ఇది తమ ఆత్మగౌరవ సమస్య అని హంసావత్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. సర్పంచ్ రాజకీయాలకు అతీతంగా స్పందించి ఇచ్చిన హామీ ప్రకారం వారం రోజుల్లో గా గూడూరు మెయిన్ రోడ్డు సమీపంలో ఆలయానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని డాక్టర్ గోపినాథ్ అల్టిమేటం జారీ చేశారు. తీజ్ కమిటీ అధ్యక్షులు ధర్మానాయక్ నాయకులు భూక్య బాలునాయక్ బానోత్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన: వంటేరు

ప్రజాపక్షం/గజ్వేల్ : సింగాటం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ కుంట రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెండే మధుతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి, వారిని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కుంట రాజు వంటి మంచి నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పార్టీ తరపున ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సింగాటం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కప్ప స్వామి మృతి చెంద



డంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పార్టీ నాయకుడు నాంపల్లి కరుణాకర్ నానమ్మ నాంపల్లి రాజవ్వ మృతిచెందగా, భార్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన దాసరి పెంటయ్య కుటుంబ సభ్యులను బెండే మధుతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నేతలు తాటికొండ మధుసూదన్ రెడ్డి, ములుగు మల్లేశం, అందోలు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అనాధలైన పిల్లలకు యువతరం యూత్ చేయూత



ప్రజాపక్షం/గజ్వేల్ : తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పిల్లలకు పల్లెపహాడ్ యువతరం యూత్ నాయకులు అండగా నిలిచారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్‌కు చెందిన గూడూరి అనసూయ(40) అనారోగ్యంతో మృతి చెందడంతో, యువతరం యూత్ నాయకులు ఆమె కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా యువతరం యూత్ అధ్యక్షుడు కొమ్ము నరేష్ యాదవ్ మాట్లాడుతూ అనసూయ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆమె భర్త గూడూరి శ్రీనివాస్ సుమారు 15 ఏళ్ల క్రితమే మృతి చెందారని, వారికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టులో భూమి, ఇల్లు కోల్పోయిన ఆ కుటుంబానికి ప్రభుత్వం రెండు పడక గదుల ఇల్లు కేటాయించిందని, ఆర్థిక ఇబ్బందులతో పాటు కుమారుడి అనారోగ్యానికి చికిత్స ఖర్చుల కోసం ఇంటి స్థలంలో కొంత భాగాన్ని విక్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తల్లి కూడా మృతి చెందడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడి చికిత్సకు ఆర్థిక సాయం అవసరమని తెలిపారు. దాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, యువతరం యూత్ గౌరవ అధ్యక్షులు శివకుమార్, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్యాషియర్ శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ ప్రశాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహిపాల్, ప్రవీణ్, బాబు, శేఖర్, దుర్గాప్రసాద్, నర్సింలు, శేఖర్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్, వేణు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

''బీసి-ఏలో 57 కులాల హక్కులను కాపాడాలి''

- నాయి బ్రాహ్మణ సేవా సంఘం ధూల్మిట్ట మండల అధ్యక్షుడు కొండూరి సతీష్ కుమార్
- ముదిరాజ్‌ల చేరికపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి..

ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట : సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బీసీఏ వర్గాల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ధూల్మిట్ట మండల నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొండూరి సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీఏ జాబితాలో ముదిరాజ్ కులస్థులను చేర్చే ప్రకటనపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరారు. ధూల్మిట్ట మండల కేంద్రంలో నాయిబ్రాహ్మణ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు కొండూర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ, బీసీఏ జాబితాలో ఇప్పటికే ఉన్న 57 కులాల్లో అధికశాతం చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్నా వెనుకబడిన వర్గాలేనని పేర్కొన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ వర్గాల పిల్లలకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రిజర్వేషన్లు కీలక పాత్ర పోసిస్తున్నాయని తెలిపారు. పరిమితంగా ఉన్న రిజర్వేషన్ ప్రయోజనాల్లో కొత్త కులాలను చేర్చడం వల్ల ఇప్పటికే జాబితాల్లో ఉన్న కులాలకు విద్య, ఉద్యోగ అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని అందోళన వ్యక్తం చేశారు. ''ఒక వర్గానికి ప్రయోజనం కల్పించే క్రమంలో ఇప్పడికే వెనుకబడిన ఉన్న 57కులాల వర్గాలకి అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు''. చేతివృత్తుల కులాల హక్కుల పరిరక్షనే ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, బీసీఏలో ముదిరాజ్‌ల చేరిక అంశంపై అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ఇప్పటికే రిజర్వేషన్లు పొందుతున్న 57 కులాల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముదిరాజ్‌లను బీసీఏలో చేర్చే ప్రకటనను ఉపసంహరించుకోవాలని కొండూరి సతీష్ కుమార్ డిమాండ్ చేశారు.

ఘనంగా గురుపాదుకా పూజ మహోత్సవం



ప్రజాపక్షం/ అల్లాదుర్గం: మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ గ్రామం జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన పూజా మందిరంలో శ్రీ శ్రీమద్రామడుగు శివరామ దీక్షతుల అచల గురు సాంప్రదాయకులు అచల పరిపూర్ణులు అమలానంద అమృతంబ సమేత ఆనందయ్య దేశికేంద్రుల 29వ వార్షిక ఆరాధన ఛాయాపట గురుపాదుక పూజ మహోత్సవం నిచ్చలానంద కాశీనాథ్ ఆర్యుల దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఐదు గంటలకు మేలుకొలుపులు ఆరు గంటలకు గురు గీతా పారాయణం 10 గంటలకు అఖండ గురుపాదుకపూజ అచల గురు జెండా ఆవిష్కరణ తదానంతరం అన్నదాన ప్రసాదం నిర్వహించారు. సాయంత్రం వేదాంత మహాసభ అచల పరిపూర్ణులు కిషన్ ఆర్యులు, శ్రీశైలం ఆర్యుల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి మానవునికి గురువు అవసరం గురువు లేనిదే ముక్తి లేదు ప్రతి ఒక్కరూ గురుపాదం పట్టి గురుసేవ చేసి ఈ మానవ జన్మ తరింప చేసుకోవాలన్నారు. గడి పెద్దాపూర్ గ్రామంలో నిచ్చలానంద కాశీనాథ్ ఆర్యుల స్వగృహంలో ప్రతినెల మూడవ ఆదివారం గురు పూజ వేదాంత విచారణ క్లాసులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్, బోగేష్, నారాయణ, స్వామి, శివరాములు, సంగారెడ్డి, శివకుమార్, మల్లప్ప, పురుషోత్తం దేశికేంద్రులు భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు

వధూవరులను ఆశీర్వదించిన పద్మా దేవేందర్ రెడ్డి



ప్రజాపక్షం/నిజాంపేట: మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు సంపత్ కుమారుడి వివాహ వేడుక ఆదివారం చల్మెడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆప్యాయంగా ఆశీర్వదించి, నూతన జీవితంలోకి అడుగుపెడుతున్న దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం ప్రేమానురాగాలతో, సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రామాయంపేట సొసైటీ చైర్మన్ బాదే చంద్రం, మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్, మాజీ ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, భాస్కరరావు, మాజీ సర్పంచులు బజార్ తిరుమల గౌడ్, ప్రభావతి, సంగు స్వామి, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్ గౌడ్, నాయకులు దుబ్బ రాజా గౌడ్, అంజా గౌడ్, మోహన్ రెడ్డి, చంద్రయ్య, పంపరి శివకుమార్, మాసుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడవి పందులు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాపక్షం/కొండపాక : గజ్వేల్ మండలం సింగటం గ్రామానికి చెందిన కుంట రాజు (40) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 15న సాయంత్రం కుంట రాజు పని నిమిత్తం హీరో ప్యాషన్ ప్రో బైక్‌పై కుకునూరుపల్లికి బయలుదేరాడు. తిరుగు ప్రయాణంలో తిప్పారం గ్రామ శివారులోని మల్లన్నసాగర్ కాలువ సమీపంలో బైక్‌కు అకస్మాత్తుగా అడవి పందులు అడ్డురావడంతో ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనలో రాజుకు తల, చేతులు, కాళ్లు, కడుపుపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి, ఆ తర్వాత లోటస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 24న రాజు మృతి చెందాడు.